

అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక
ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 85 | ఆదివారం 21 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-





# గ్రామ గ్రామాన యోగా మందిరాలు

### బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు యోగాసనాలు

### తిరుపతిలో యోగాంధ్ర--2027

### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, జూన్ 21):**

ఇంటింటికీ యోగా... సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు కార్యాలయాల్లో యోగా మందిరాలను నిర్మిస్తామని అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సీఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు - మిగతా2లో




## యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలి

### -- విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**(అంకుశం, విశాఖపట్నం, జూన్ 21):**



ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం విశాఖపట్నం బీచ్ రోడ్డులోని సాగరిక ఫంక్షన్ హాలులో - మిగతా2లో

# ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు



### రేపటి నుంచి శ్వేతపత్రాలు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు

### 10 అంశాలపై రిపోర్టులు సిద్ధం

**(అంకుశం, అమరావతి, జూన్ 21)**

ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై 'ప్రోగెస్ రిపోర్ట్ 2024-26' పేరుతో విడుదల చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేత పత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి - మిగతా2లో

## శంషాబాద్ నుంచి ఉమ్రా యాత్రకు..

### హాజీలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఫరూక్

**(అంకుశం, గుంటూరు, జూన్ 21):**

తెలంగాణలోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ హాజీలకు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఫరూక్‌కు రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన ప్రతి యాత్రికుడికి హసన్ భాష అభినందనలు తెలిపారు. యాత్రికులందరూ సురక్షితంగా వెళ్లి, తమ ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా స్వదేశానికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఉమ్రా యాత్ర వారి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆధ్యాత్మిక సంతప్తిని నింపాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా యాత్రికులు దేశం, రాష్ట్రం అభివద్ధి చెందాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించాలని హసన్ భాషా కోరారు.





## సూర్య నమస్కారాలను తప్పనిసరి చేసిన తొలి జిల్లాగా రికార్డు

### కోటి మందితో యోగ ప్రపంచ రికార్డులో భాగస్వామ్యం

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి

# ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

-మొదటిపేజీ తరువాయి

శ్వేత పత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతో పాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సీఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో 'డెవలప్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో 'గుడ్ గవర్నెన్స్' ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం, పీ4 వంటి వాటితో 'వెల్ఫేర్ - ఎంపవర్మెంట్' ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు. వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాలను తప్పనిసరి చేసిన తొలి జిల్లాగా రికార్డు

**అంకుశం న్యూస్ విశాఖపట్నం, జూన్ 21 :**

జిల్లాలోని ప్రతి పాఠశాల విద్యార్థికి సూర్య నమస్కారాలను తప్పనిసరి చేసిన మొట్టమొదటి జిల్లాగా పార్వతీపురం మన్యం జిల్లా రికార్డు సృష్టించిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సగర్వంగా ప్రకటించారు.పాఠశాలల్లో సూర్య నమస్కారాలు తప్పనిసరి చేయడం బహుశా ప్రపంచంలోనే మన్యం జిల్లా ప్రథమ స్థానంలో ఉండవచ్చని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయుష్ శాఖ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలు పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన యోగా సాధకులను ఉద్దేశించి ప్రసంగించారు.యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ఏకకాలంలో యోగాసనాలు వేసి సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించారని, ఇందులో మన్యం జిల్లా ప్రజలు భాగస్వాములు కావడం గర్వకారణమని కొనియాడారు. ఈ బృహత్తర కార్యక్రమానికి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగస్వామ్యం



అయ్యేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ పూర్తిగా నిండిపోయి, స్థలం సరిపోక అనేకమంది వెలుపల నిలబడి యోగా చేయాల్సి వచ్చిందని, ఇది జిల్లా ప్రజల్లో ఉన్న ఆరోగ్య చైతన్యానికి నిదర్శనమని అన్నారు. యోగా సాధకుల ఉత్సాహాన్ని చూసి ప్రకృతితో పాటు సూర్యుడు కూడా అనుకూలించి శుభోదయం పలకడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని చెప్పారు. యోగా అనేది కేవలం వ్యాయామం కాదని, మన సంస్కృతి అందించిన అమూల్యమైన ఆరోగ్యవరమని గుర్తుచేశారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో 12 పతకాలు సాధించిన వారికి, జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జ్ఞాపికలను, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్(ఖీూజ), జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.మాధురి, మునిసిపల్ కమిషనర్ డి.పావని, ఆయుష్ శాఖ వైద్యాధికారి టి.హేమాక్షి, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా. టి.జగన్మోహనరావు, డిఎంహెచ్ఐ డా. ఎస్.భాస్కరరావు, డీసీహెచ్ఎస్ డా. జి.నాగభూషణ రావు, ఇతర జిల్లా అధికారులు, యోగా శిక్షకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యోగా ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుపై ఎల్‌నినో!

**ఖమ్మం జిల్లాలో జాడలేని వర్షాలు**

**ఈ ఏడాది భారీగా తగ్గనున్న వరిసాగు**

**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలంటున్న అధికారులు**

**ఆరుతడి, పూనాస పంటలే దిక్కంటున్న రైతులు**

వాతావరణ శాఖ చెప్పినట్లే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఖమ్మం జిల్లాలోని చాలా మండలాల్లో ఇప్పటివరకు వర్షాల జాడ లేదు. జూన్ చివరివారం వచ్చినప్పటికీ జిల్లాలో ఎక్కడా పెద్ద వానలు కురవలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు ఈ ఏడాది వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారనున్నది. ముఖ్యంగా వరిసాగుపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుంది. దీంతో రైతులు అటు వరి నారుమడులు సిద్ధం చేయాలా, లేక ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలా.. అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. అయితే ఈ నెలాఖరు వరకు సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే స్వల్పకాలిక వరి వంగడాలను విత్తుకోవాలని, లేదంటే ప్రత్యామ్నుయ పంటలనే ఎంచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

వానకాలం ప్రారంభమైందంటే చాలు ఖమ్మం జిల్లాలో రైతులు వరి నారుమడులు సిద్ధం చేయడంలో బిజీబిజీగా ఉంటారు. కానీ, ఈ ఏడాది పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. చిరుజల్లులు మినహా ఎక్కడా భారీ వర్షాలు నమోదు కాలేదు. భూమినే నమ్ముకొని కుటుంబాలను నెట్టుకొస్తున్న అన్నదాతలు వరుణదేవుడి రాక కోసం ఎదురుచూస్తున్నారు. ఆకాశం వైపు చూస్తూ.. వానకాలం పంటల సాగుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. వానకాలంలో 3.20 లక్షల ఎకరాల్లో వరిసాగు విస్తీర్ణం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వరిసాగు విస్తీర్ణం పూర్తిగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఎల్‌నినో కారణంగా ఈ వానకాలం సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షాలు నమోదవుతాయన్న వాతావరణ శాఖ అంచనాలు రైతుల్లో ఆందోళన పెంచుతోంది. ఈ నెలాఖరు వరకు సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే స్వల్పకాలిక వరి వంగడాలను విత్తుకోవాలని, లేదంటే వద్దని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. దీంతో రైతులు వర్షాలు కురుస్తాయా లేక ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలా అన్న



మీమాంసలో పడ్డారు.

**భారీ వర్షాల కోసం ఎదురుచూపు..**

గతేడాది వానకాలం సీజన్ కంటే ముందే మే చివరిలోనే జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి, దీంతో రైతులు మొదటివారంలోనే పెద్దఎత్తున విత్తనాలు వేశారు. కానీ, ఈ ఏడాది పరిస్థితి భిన్నంగా ఉంది. జిల్లాలోని పలు మండలాల్లో ఓ మోస్తరు వానలు పడ్డాయి. పలు మండలాల్లో అసలు వర్షపాతమే నమోదు కాలేదు. రఘునాథపాలెం, ఖమ్మంరూరల్, కూసుమంచి, పాలేరు, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మినహాయిస్తే మిగతా అన్ని మండలాల్లో వర్షాభావ పరిస్థితులే నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు సాగు విషయంలో ఆందోళనకు గురవుతున్నారు. జూన్ మొదటి రెండు వారాల్లోనే రైతులు పొడి దుక్కుల్లోనే విత్తనాలు వేస్తారు. వర్షాలు కురిస్తే అవి మొలకెత్తుతాయనే ఆశతో ముందుకెళ్తారు. జూన్ చివరి వరకు కూడా పత్తి విత్తనాలు వేయడాన్ని సాధారణ సాగుగానే పరిగణిస్తారు. జూలై మొదటి వారంలో కొంత ఆలస్యంగా, ఆ తరువాత వారాన్ని పూర్తిగా ఆలస్యంగా పరిగణిస్తారు. ఆలస్యంగా సాగు చేయడం ద్వారా చీడపీడలు, ఎదుగుదల లోపం, కాత, పూత సరైన సమయంలో రాకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమై పంట నష్టాన్ని చవిచూసే పరిస్థితి ఉంటుంది. ఈ కారణంగా జూన్‌లోనే విత్తనాలు వేసేందుకు రైతులు మొగ్గు చూపుతుంటారు.

**ప్రత్యామ్నాయ పంటల వైపు..**

వర్షాభావ పరిస్థితులు, యూరియా కొరత, ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో సమస్యల నేపథ్యంలో వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవడం మేలు అని శాస్త్రవేత్తలు చెప్పడంతో రైతులు అటువైపుగా చూస్తున్నారు. 120 రోజుల కాలవ్యవధిలో చేతికొచ్చే పంట రకాలు ఆర్ఎన్ఆర్, తెలంగాణ సోనా రకాలపై ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇది కూడా వేయలేకపోతే తక్కువ నీటి తడులతో పండే పంటలైన జొన్న, శనగ, పెసర, బొబ్బెర, కూరగాయల పంటలు సాగు చేయాలని బోర్లు, బావుల కింద ఉన్న రైతులు ఆలోచన చేస్తున్నారు.


## వానలు కురవాలని హిమ్మత్‌నగర్‌లో కప్పతల్లి ఆడిన గ్రామస్తులు

**వీణవంక :** వీణవంక మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఆదివారం వానలు కురవాలని కోరుతూ సర్పంచ్ జడల శ్రీకాంత్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దలు అందరూ కలిసి కప్పతల్లి ఆట ఆడి, ప్రత్యేక పూజలు చేశారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు బిందెలతో నీళ్లు ఎత్తుకొని గ్రామంలోని బొడ్రాయి, హనుమాన్, పోచమ్మతల్లి దేవాలయాల్లో విగ్రహాలకు నీళ్లు పోసి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సాగుకాలం దాటిపోతున్నా వర్షాలు కురవకపోవడంతో వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ గ్రామంలో కప్పతల్లి ఆడి, గ్రామంలోని దేవతలందరికీ ప్రత్యేక పూజలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మ్యాక శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ నల్ల తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు గెల్లు రమేష్, కర్ణకంటి భాస్కర్‌రెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి, రఘువరన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**తాండూర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆదివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో తాండూర్ మండల వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, తాండూర్ పీహెచ్‌సీ ఆయష్ దవాఖానలో డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో సామూహిక యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వాటి ప్రయోజనాలు గురించి యోగా శిక్షకులు, పీఈటీ తొగరి శ్రీనివాస్, ఉప్పుట్ల చందు అవగాహన కల్పించి కొన్ని ముఖ్యమైన ఆసనాలను కార్యక్రమానికి హాజరైన వారితో వేయించారు. యోగా సాదనతో అనేక శారీరక రుగ్మతలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నిత్యం యోగా సాధనతో మన శరీరంలోని అవయవాలన్నీ సక్రమంగా పని చేసి వ్యాదులను దూరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తాండూర్ మండల వాకర్స్ క్లబ్

## గ్రామ గ్రామాన యోగా మందిరాలు






-మొదటిపేజీ తరువాయి

రామ్ దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సీఎం చంద్రబాబు యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సీఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజీఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రామ్ దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం అన్నారు.

"యోగాంధ్ర--2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సష్టించాం. ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం. సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం. వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం... సంజీవనిలో యోగాను చేరుస్తాం. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. నేను 30 ఏళ్ల నుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను.. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడం వల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షల మంది శిక్షకులు యోగాలో పాల్గొన్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కాయి...వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్నాయుడు, శ్రీనివాస వర్మ, యోగా--నేచురోపతి సలహాదారు మంతెన సత్యనారాయణరాజు, మంత్రి సత్యకుమార్ యాదవ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, ఎస్. సవిత పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని సాగరిక ఫంక్షన్ హాల్‌కు మార్చి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్, డీఎఫ్‌వో రవీందర్ ధామా, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, వెంకటరత్నం తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే యోగా అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సామూహిక యోగాసనాల్లో పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఆకట్టుకున్న సామూహిక యోగాసనాలు



**కోల్ :** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా గోదావరిఖని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం నిర్వహించిన సామూహిక యోగాసనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యాంత్రిక జీవనంలో ఆరోగ్యమే మహాభాగ్యమని సందేశాన్ని ప్రజల్లో స్ఫూర్తి కలిగించేలా వివిధ వర్గాల ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి యోగసానాలతో ఆకట్టుకున్నారు. ఆమె మాట్లాడుతూ యోగ అనేది వ్యాయామం మాత్రమే కాదనీ, మనిషి శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తమ దైనందిన జీవితంలో 'యోగను దినచర్యగా అలవర్చుకోవాలన్నారు. యోగ గురువు సరోత్తమరెడ్డి మాట్లాడుతూ యోగ సాధన ద్వారా ఆరోగ్యంపై ఆసక్తి పెంపొందించుకోవడంతో పాటు భారతీయ సంస్కృతి గొప్పతనంను గుర్తు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు రజనీ, సుల్వ లక్ష్మీనారాయణ, ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, ఎల్తూరి సరిత, జక్కుల పద్మ, కోట తిరుమల, జక్కన రాజ్యలక్ష్మీ, కోడూరి రమేష్, జక్కన్న బాలు, ప్రవీణ్, లక్ష్మీనర్సయ్య, గంగరాజు, రాజయ్య, నరసింహారెడ్డి, కళ్యాణ్, వకుళాభరణం వేణు, జనగామ శివరాం అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వీణవంక, కోర్కల్ చేనేత సంఘాల ఎన్నిక ఏకగ్రీవం.. నూతన చైర్మన్లుగా పద్మలత, సత్యనారాయణ

**వీణవంక :** వీణవంక మండలంలోని వీణవంక, కోర్కల్ చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయగా ఆదివారం చైర్మన్లతో పాటు పాలకవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వీణవంక, కోర్కల్ చేనేత సహకార సంఘంలో ఒక్కో డైరెక్టర్ స్థానానికి ఒకటే నామినేషన్ దాఖలు కాగా ఎన్నిక ఏకగ్రీవం అయ్యాయి. వీణవంక చేనేత సంఘం చైర్మన్ గా జడల పద్మలత, వైస్ చైర్మన్ గా ఉయ్యాల రాజయ్య, కోశాధికారిగా చిందం సదానందం, కోర్కల్ చేనేత సంఘం చైర్మన్ గా అడిగొప్పుల సత్యనారాయణ, వైస్ చైర్మన్గా అడిగొప్పుల నిర్మల, కోశాధికారిగా బొద్దుల భావనరుషిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు రూప, సురేందర్రెడ్డి, అక్బర్లు తెలిపారు. అనంతరం వీరితో పాటు డైరెక్టర్లకు ఎన్నికల అధికారులు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన వారికి మాజీ చైర్మన్ జడల రమేష్ తో పాటు సభ్యులు పూలమాళలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ నూతన పాలకవర్గం, చేనేత సహకార సంఘం సభ్యులు, పెద్దలు ఉన్నారు.

## కాటమరాయుడుగా కొండల లక్ష్మీ నారసింహుడుగా వెలసిన స్తోత్రాద్రి గిరిప్రదక్షిణ రోడ్డు మార్గానికి భూమిపూజ చేసిన శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ గారు.

**అంకుశం న్యూస్, కదిరి,జూన్:21:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలనే సంకల్పంతో కదిరి నియోజక వర్గం శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం శ్రీవారు కాటమ రాయుడుగా, కొండల లక్ష్మీ నారసింహుడుగా వెలసిన స్తోత్రాద్రి పర్వతం వద్ద శ్రీవారి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రతి నెలా స్వాతి నక్షత్రం రోజున శ్రీ వారి భక్తులు స్తోతాద్రి గిరిప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తుల సౌకర్యార్థం భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.శ్రీ వారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తోంది అందులో భాగంగానే కదిరి ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం అందుకు కదిరి కొండ చుట్టూ ఉన్నటువంటి రైతులు , పట్టణ ప్రముఖులు అభివృద్ధి కోసం సహకరించాలని కోరుకుంటున్నామని,పెద్దఎత్తున గిరి ప్రదక్షిణలో పాల్గొనే శ్రీ వారి భక్తుల , యువకుల ఆకాంక్షలను,హిందూ ధార్మిక సంస్థల మనోగతాన్ని గత సంవత్సరం నుంచి గమనిస్తున్నామని అందుకు అనుగుణంగానే ప్రభుత్వ అధికారుల సహకారంతో గిరి ప్రదక్షిణకు రోడ్డు మార్గం పనులు పూర్తి చేస్తామని కందికుంట వెంకట ప్రసాద్ హామీ ఇచ్చారు.శ్రీ వారి భక్తుల గిరి ప్రదక్షిణ సౌకర్యార్థం రోడ్డు మార్గం నిర్మాణం కోసం భూమి పూజ చేసిన కదిరి నియోజక వర్గం శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కి శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,కదిరి ఎం.ఆర్.ఓ రెడ్డి శేఖర్ , ఆర్డీవో కళావతి , ఆలయ ఈవో శ్రీనివాసుల రెడ్డి,ప్రధాన అర్చకులు వసంత నరసింహా చార్యులు, మాజీ శాసన సభ్యులు మిట్టా పార్థసారథి , లక్ష్మణ కుటాల, మిట్టా వంశీ కృష్ణ,కూటమి నాయకులు, కార్యకర్తలు ,రెవెన్యూ అధికారులు,ఆలయ అధికారులు,పట్టణ ప్రముఖులు , శ్రీ వారి భక్తులు,శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు ,హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు ,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



# గ్రామాల్లోకి వెలుగు బండ్లు వస్తున్నాయో

**అంకుశం న్యూస్ మడకశిర .జూన్.21:** వన్య ప్రాణులకు ఆహారం, నీరు కరువై సమీప గ్రామా ల వైపు గత్యంతరం లేక ఆకర్షితులవుతున్నాయి.తమ కనీస అవసరాలను తీర్చుకునే నేపథ్యంలో సింగేపల్లి గ్రామంలో ఎలు గుబంట్లు హల్చల్ చేస్తుండ టంతో గ్రామస్తుల్లో భయాం దోళనలునెలకొన్నాయి. ముఖ్యంగా నియోజకవర్గంలోని మొత్తం గ్రామాలు కొండచరి యలకు , అటువి ప్రాంతాల కు అత్యంత చెరువలో ఉం టున్నాయి.దీంతో రాత్రి ,ఉదయం ఎప్పుడు పడితే అప్పుడు వేల పాల అన్నది లేకుండా నివాస గృహాల వైపువకు వస్తున్నాయి ఎలుగుబంట్లు .దీంతో చిన్నపిల్లలు, మహిళలు భయంతో వణికి పోతున్నా రు.రాత్రి వేళల్లో అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లేందుకు కూడా గ్రామస్తు లు జంకుతున్న దుస్థితి నెలకొనిఉంది.ఆదివారం మండల పరిధిలోని సింగేప ల్లి గ్రామంలో ఉదయం వీళ్ళ ముంగిట ఎలుగు చొరబడగ గమనించిన గ్రామస్తులు, యువకులు,గ్రామ శునకా లు వాటిని వెంబడిస్తూ పొలాల వైపు తరిమికొట్టా రు.ఇప్పటికైనా వన్యప్రాణు లు అటవీ ప్రాంతంలో తమ కనీస అవసరాలు కరువై గ్రామాల బాట పడకుండా అటవీ శాఖ సిబ్బంది చూడాలని కోరుతున్నారు. ముఖ్యంగా వన్య ప్రాణుల కు వాటి నివాస ప్రాంతం లోనే ఆహారం, నీరు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాల వైపు రాకుం డా జాగ్రత్త తీసుకోవాలని వేడు కుంటున్నారు.





# తండ్రి ఆరోగ్యం ఇంటిల్లిపాదికి శ్రీరామరక్ష

– డా. మురళీ కృష్ణ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**అంకుశం ప్రతినిధిహైదరాబాద్ (నిజాంపేట్), జూన్ 21:** తండ్రి ఆరోగ్యం ఇంటిల్లిపాది కి శ్రీ రామ రక్ష.....అలాగే ఆరోగ్యవంత జీవితం ద్వారానే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుంది అని ప్రముఖ వైద్యులు డా. మురళీ కృష్ణ అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా హైదరాబాద్ నిజాంపేట్ రాజీవ్ గాంధీ నగర్ లోని క్రిష్ మెడ్ స్పెషాలిటీ క్లినిక్స్ లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డా, మురళీ కృష్ణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తరచూ వైద్య పరీక్షల ద్వారానే ఆరోగ్యపరమైన, శారీరక లోపాలను గుర్తించి సరిచేసుకోగలరని అన్నారు. తమ బిడ్డల ప్రతి అడుగులోనూ వెన్నంటి నడిచే ఆదర్శం తండ్రులదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ప్రేమకు అమ్మ ప్రతిరూపం అయితే....బాధ్యత కు నాన్న నిలువెత్తు నిదర్శనమని అన్నారు. పిల్లల చిరునవ్వు కోసం తన జీవితాన్ని త్యాగం చేసేది నాన్న అని అన్నారు.

ఈ వైద్య శిబిరం లో కంప్లీట్ బ్లడ్ కౌంట్, రాండమ్ బ్లడ్ షుగర్, ఎదీూ1జ, లివర్ ఫంక్షన్ తదితర పరీక్షలు జరిగాయి.

ముందుగా ఫాదర్స్ డే కేక్ కటింగ్ జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మురళీ కృష్ణ సతీమణి డా. శ్వేత పద్మ, తల్లితండ్రులు శ్రీమతి అరుణ కుమారి – ఎస్ సాంబశివరావు, నిమ్మరాజు కుమారుడు శ్రీవత్సవ కుమార్, ఆయా కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



## జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలి

– జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 21:** మానవ జీవన శైలిలో యోగాను ఒక భాగం చేసుకోవలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ,ఎస్పీ సతీష్ కుమార్ విద్యాగిరి వేదికపై జరిగిన యోగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా అధికారులు, విద్యార్థి లోకం మరియు యోగా సాధకులతో కలిసి ఆయన ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ..నిత్య జీవితంలో యోగా ప్రాధాన్యత: ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని, దీని ద్వారా శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని పిలుపునిచ్చారు.యోగా చేయడానికి పెద్దగా స్థలం లేదా ఖరీదైన పరికరాలు అవసరం లేదని, కేవలం ఒక మ్యాట్ (చాప) ఉంటే ఇళ్లలోనే సులభంగా సాధన చేయవచ్చని తెలిపారు. శరీరాన్ని శ్రమింపజేస్తూ, మనస్సును అంతర్ముఖం వైపు మళ్లించి ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుందని వివరించారు.ఈ సందర్భంగా 76 సంవత్సరాల వయసులోనూ ఎంతో చురుగ్గా, యువకులకు స్ఫూర్తినిచ్చేలా యోగాసనాలు వేసిన నారాయణ రెడ్డి గారిని మరియు రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. గౌరవ ప్రధానమంత్రి గారి పిలుపుతో దేశవ్యాప్తంగా, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అమరావతిలోనూ ఈ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. మన శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామ స్థాయిల్లో ఈ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగానిర్వహించినందుకు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తో పాటు ఇతర అధికారులకు, విద్యార్థులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అదనపు ఎస్పి అంకిత సురన,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డిఆర్డిఎ పిడి నరసయ్య,జిల్లా అధికారులు, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గంలోఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### యోగా ఉపాసకులతో కలసి ఆసనాలు వేసిన ఎమ్మెల్యే అమిలినేని

**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం జూన్ 21 :**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కళ్యాణ్ దుర్గం పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు సురేంద్రబాబు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోగాకు ప్రాముఖ్యత కల్పిస్తూ ప్రతి ఒక్కరు ఆచరించి మానసిక ప్రశాంతతతో వ్యాధుల నుంచి బయటపడి సంపూర్ణ ఆరోగ్యం సాధించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజావేదిక నందు పట్టణంలోని పురప్రముఖులు, యోగా ఉపాసకులు, టీడీపీ నాయకులు, విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , ఆర్డీఓ వసంత్ బాబు , కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, మున్సిపల్ కమీషనర్ వంశీ కృష్ణ భార్గవ్ పోలీసు సిబ్బంది పాల్గొని ఆసనాలు వేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఏడు పదులు దాటిన వయసులో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిత్యం 18 గంటల పాటు పనిచేస్తున్నారు అంటే ఆయన ప్రతి రోజు పాటించే యోగా ఆసనాలే కారణం..ప్రతి నిత్యం ఎంత పని ఉన్నా ఏమాత్రం అలసిపోకుండా పనిచేస్తున్నారు అంటే మనం అందరం అర్థం చేసుకుని ప్రతి రోజు ఒక గంట సేపు యోగాకు సమయం కేటాయించి మంచి ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత పొందాలని అన్నారు..మన ప్రాంతానికి యోగా అనేది చాలా అవసరం అని, అలాగే రాళ్లనంతపురం గ్రామంలో పాఠశాల తనిఖీ చేయడానికి వెళితే అక్కడి విద్యార్థులు తమకు యోగా మ్యాట్లు కావాలని అడిగారు అంటే వారికి ఈ వయసులోనే అలాంటి ఆలోచన రావడం నిజంగా గొప్ప విషయం..నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అంటే అది మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్కుతుందన్నారు.. అలాగే కళ్యాణదుర్గం పట్టణంలో యోగా చేసేందుకు నగరవనంలోనే ఏర్పాటు చేసే అవకాశాన్ని జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అందరికి అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు..అనంతరం యోగా గురువులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సన్మానించి వారికి జ్ఞాపికను బహుకరించారు..





## నల్లమాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలు

– ఎంపీడీవో దేశం గాని అంజినప్ప ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం వేడుకలు

– యోగా దినోత్సవం వేడుకల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు

**అంకుశం న్యూస్,శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గం,జూన్:21:** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యోగాంధ్ర కార్యక్రమమును యోగా గురువు అశోక్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేశం గారి అంజినప్ప ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు నల్లమాడ హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,అధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీ మంజునాథ్ రెడ్డి,కస్తూరిబా పాఠశాల విద్యార్థులు, మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి అబ్దుల్ మునాఫ్, నల్లమాడ పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్ , మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు,స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు,నల్లమాడ గ్రామ ప్రజలు,పారిశుద్ధ కార్మికులు అలంక నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం -మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**వైఎస్ఆర్ కడప జిల్లా, బద్వేల్, జూన్ 21(అంకుశం పత్రిక):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకొని బద్వేల్ నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ ఛైర్మెన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, యోగా సాధకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపద యోగా అన్నారు. యోగా సాధన చేయడంవల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, క్రమ శిక్షణ, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

– అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా చేసిన సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 21:** ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని తన నివాసంలో ఆమె యోగాసనాల సాధన చేశారు. సూర్యోదయాన ఆసనాలు వేస్తూ.. ప్రశాంత వాతావరణంలో గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మనిషి ప్రతి రోజు హుషారుగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. యోగాను తప్పనిసరి అలవాటుగా చేసుకోవాలన్నారు. రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి చేస్తే.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే ఉండదన్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశానికి వారసత్వ సంపదగా వచ్చిన యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూస్తున్నారన్నారు. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని.. ఇందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే సునీత కలిశారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపారు...





## ముగిసిన ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

ఫైనల్ లో గుంతకల్ అనంతపురం జట్లు హోరాహోరి గా పోటీ

అనంతపురం జట్టుపై గుంతకల్ జట్టు గెలుపు

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ జూన్ 21:** ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ముగిసింది. అనంతపురం గుంతకల్ జెట్ ఫైనల్లో హోరా హోరీగా పోటీపడ్డాయి. అనంతపురం జట్టుపై గుంతకల్ జట్టు గెలిచింది. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథులుగా విచ్చేసి బహుమతులు ప్రధానం చేసేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాజీటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి , టీడీపీ నాయకులు పర్వాతనేని శ్రీధర్ బాబు పాల్గొన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని హై స్కూల్ లో ఎన్టీఆర్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేత గుంతకల్లు టీమ్ కీ ౹1150000/- రూపాయలు మాజీటీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి అందజేశారు. ?75000/- రూపాయలు మీనాక్షమ్మ ట్రస్ట్ చైర్మన్ కోప్పుల రవికాంత్ రమణ ?75000రూపాయలు, ఫైనల్ మ్యాచ్ లో ఓడినా రన్నర్స్ అనంతపురం జట్టుకు 75000/- రూపాయలు టీడీపీ నాయకులు పర్వాతనేని శ్రీధర్ బాబు అందజేశారు. . ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మండల కన్వీనర్ లక్ష్మి నారాయణ , టీడీపీ నాయకులు అశోక్ కుమార్ ఎస్ నారాయణస్వామి పటేల్ బూసి బు ల్లే రామ్మూర్తి, హరి, నారా బాబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ యోగా చేయాలి

**- : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని యోగాని నిత్యం కొనసాగించాలి..**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**- : యోగాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి.**

**- : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్..**

**- : అనంతపురంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో పాల్గొని యోగా చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు..**







**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 21 :**12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం ఉదయం యోగాంధ్ర - 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించగా... ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఏపీ వీర శైవ లింగాయత్ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఛైర్మన్ స్వప్న, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, దూదేకుల ఫెడరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ భూమా నాగరాగిని, తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా సుమారుగా 4,000 లొకేషన్ లలో 5 లక్షల మంది వరకు పాల్గొంటున్నారన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో తనతో పాటు అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారన్నారు. గత నెల రోజుల నుంచి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు కాంపిటీషన్లను చేయడం జరిగిందని, అందులో గెలుపొందిన సుమారు 50 మందికి మెమెంటోలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, దీనిని ఏర్పాటు చేసుకునేందుకు పనిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. యోగాపై అవగాహన కల్పించేందుకు నెల రోజులుగా ప్రయత్నం చేస్తున్నామని, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క అవగాహనను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు.

- ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతదేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు, మన రాష్ట్రంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారన్నారు. గతంలో యోగా అంటే తెలిసేది కాదని, సీఎం చంద్రబాబు నాయుడు గారు యోగా కార్యక్రమాన్ని ఒక ప్రక్రియగా తీసుకువచ్చి మనలో యోగాని భాగం చేశారన్నారు. మానసిక, ఫిజికల్, ఇతర రకాల సమస్యలు అన్నీ తగ్గిపోయేలా యోగా ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంతకుముందు విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగిందని, అప్పటినుంచి ప్రతి ఇంట్లోనూ యోగా భాగస్వామ్యం అయిందని, ఇది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చలవ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగాంధ్రపై పలు కాంపిటీషన్లను నిర్వహించగా అందులో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్, అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, తదితరులు మెమెంటోలను అందజేశారు.

- ఈ సందర్భంగా యోగా మాస్టర్లు ఆంజనేయులు, నిరంజన్, తిప్పయ్య, సుశీల అందరిచేత యోగాసనాలు వేయించారు.

- ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డీఓ రామ్మోహన్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్యా నాయక్, ఆయుష్ వైద్యాధికారి డా.తిరుపతి నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, డ్వామా పిడి సలీమ్ భాష, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఆర్డీఏ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఎండోమెంట్ ఏసి మల్లికార్జున ప్రసాద్, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, అనధికారులు, పెద్దఎత్తున ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

**- అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూన్ 21:** జిల్లాలో ఈరోజు జరుగుతున్న నీట్ (చీజుజు) పరీక్షల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు పరీక్షలు ప్రశాంతంగా మరియు పారదర్శకంజా జరిగేలా చూసేందుకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్వయంగా రంగంలోకి దిగారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా మరియు బందోబస్తు చర్యలను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమీక్షించారు.?ఇందులో భాగంగా జిల్లాలోని పలు ప్రధాన పరీక్షా కేంద్రాలను లిఎస్పీ జగదీష్ సందర్శించారు.

**ఎస్పీ గారు పరిశీలించిన పరీక్షా కేంద్రాలు :**

స్థానిక ఎస్.ఎస్.బి.ఎన్ (SSBN) కళాశాలప్రభుత్వ జూనియర్ కళాశాల కే.ఎస్.ఎన్ (KSN) కళాశాల జేఎన్టీయూ (JNTU) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ ముఖ్య ఆదేశాలు మరియు సూచనలు :

- **144 సెక్షన్ అమలు :** పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరిసరాల్లో గుంపులుగా గుమికూడకుండా గట్టి నిఘా ఉంచాలని స్పష్టం చేశారు.

**డ్రోన్ కెమెరాలతో నిఘా :** పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడానికి అధునాతన డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. ప్రతి కదలికను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సాంకేతిక విభాగాన్ని ఎస్పీ జగదీష్ ఆదేశించారు.

**పెట్రోలింగ్ బృందాలకు దిశా నిర్దేశం :** పరీక్షా కేంద్రాల పరిధిలో నిరంతరం గస్తీ తిరిగే పోలీస్ పెట్రోలింగ్ బృందాల పనితీరుపై ఎస్పీ జగదీష్ ప్రత్యేక సూచనలు చేశారు. ఏ చిన్న సమస్య తలెత్తినా తక్షణమే స్పందించేలా బృందాలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**జిరాక్స్ సెంటర్ల మూసివేత :** పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని అన్ని జిరాక్స్ సెంటర్లను (శవతీశీఞ జవత్‌తీవం) పరీక్ష ముగిసే వరకు తప్పనిసరిగా మూసివేయించాలని అధికారులను ఆదేశించారు.

? విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదు : పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పరంగా గానీ, ఇతరత్రా గానీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా స్థానిక పోలీస్ అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని లిఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, ఎస్బీ సి.ఐ ధరణీ కిశోర్ మరియు ఆయా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరవకొండలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- యోగా గురూజీ నాగమల్లి ఓబులేసుకు ఘన సన్మానం**




**ఉరవకొండ, జూన్ 21 ప్రజాతేజామ్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అత్యంత ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలజ రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురూజీ,జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యాపకులు,విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యత, విశిష్టతలను వివరించారు. కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించిన యోగా సాధనలో నాగమల్లి ఓబులేష్ వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు, ధ్యాన విధానాలను ప్రదర్శించి వాటి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను విశదీకరించారు. యోగా ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రత ,క్రమశిక్షణ ,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూ, "యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపద.యోగా సాధన ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యవంతంగా మారుతుందన్నారు. నేటి యువత యోగాను జీవితంలో భాగం చేసుకుంటే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుంది" అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలజ రాణి మాట్లాడుతూ, యోగా ప్రచారం మరియు ఆరోగ్య చైతన్య కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలు అందిస్తున్న నాగమల్లి ఓబులేష్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు.విద్యార్థుల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

అనంతరం యోగా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ వేలాది మందికి యోగా శిక్షణ అందిస్తున్న యోగ గురూజీ నాగమల్లి ఓబులేసును కళాశాల యాజమాన్యం శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. మస్తాన్,అధ్యాపకులు సుధాకర్, పరమేష్, వెంకటేష్, వెంకటరమణ, ఆదినారాయణ ,రాజేష్, ప్రశాంత్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## మడకశిరలో రాష్ట్ర సమాచార కమిషనర్ రవి యాదవ్‌కు మర్యాదపూర్వక భేటీ



**అంకుశం న్యూస్ మడకశిర జూన్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ రవి యాదవ్ వ్యక్తిగత కార్యక్రమంలో భాగంగా మడకశిరకు విచ్చేసిన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా. డి. శ్రీనివాసమూర్తి, ఆంధ్రప్రదేశ్ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ నరసింహరాజు, సీనియర్ నాయకులు శ్రీ భోజరాజు (మాజీ ఎంపీటీసీ)తదితరులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పారదర్శక పాలన, సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలు, ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపు, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, స్థానిక అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు అత్యంత కీలకమైన సాధనమని, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో పారదర్శకత ముఖ్య పాత్ర పోషిస్తుందని రాష్ట్ర సమాచార కమిషనర్ శ్రీ రవి యాదవ్ గారు పేర్కొన్నారు. డా. డి. శ్రీనివాసమూర్తి గారు మడకశిర ప్రాంత అభివృద్ధి, ప్రజలకు సమాచార ప్రాప్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు సంబంధించిన పలు అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.

## సింగనమలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సింగనమల , బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ జూన్ 21 :**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగనమల , బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో భాస్కర్ , సదాశివ అధ్యక్షతన ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా సాధనలో యోగా ఆసనాలు, ప్రాణాయామాలు ,ధ్యాన విధానాలను ప్రదర్శించి వాటి శారీరక,మానసిక,ఆధ్యాత్మిక ప్రయోజనాలను విశదీకరించారు. యోగా ద్వారా ఆరోగ్యం,ఏకాగ్రత,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఎంపీడీవో సదాశివ సూచించారు. భాస్కర్ మాట్లాడుతూ ..యోగం భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వ సంపద.యోగా సాధన ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం కూడా ఆరోగ్యవంతంగా మారుతుందన్నారు. నేటి యువత యోగాను జీవితంలో భాగం చేసుకుంటే దేశ భవిష్యత్తు మరింత బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలోజూన్ 22వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక,

**- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 21 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో రేపు 22న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**జూన్ 22వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

- జూన్ 22వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## 22 వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కరించిన టీడీపి నాయకులు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 21:** ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయినగర్ లో అరిగెల పోతన్న హాస్పిటల్ పక్క సందులో ఉన్న బోరింగ్ గత కొన్ని రోజులుగా నీరు రావడంలేదని సీడ్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కమతం కాటమయ్య గారి దృష్టికి అక్కడ ఉన్న స్థానిక ప్రజలు సమస్యను తీసుకుపోగా బోరింగ్ ను రిపేర్ చేయిస్తానని చెప్పి మున్సిపల్ కమిషనర్ గారితో మాట్లాడి ఆదివారం ఉదయం రిపేర్ చేయించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో సీడ్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కమతం కాటమయ్య గారు , పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ గారు , స్థానిక టిడిపి నాయకులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..